Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 235 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :235 | గురువారం 21 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774



## సింహం ఎప్పటికీ సింహమే

- పవర్‌ఫుల్ డైలాగ్‌తో.. పొత్తుపై విజయ్ క్లారిటీ
- వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదు
- ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు
- మాది స్వార్థపూరిత కూటమి కాదు.. ఆత్మగౌరవ కూటమి
- బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు.. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు



## యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ

- రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు.
- ఇది కుటుంబ అభద్రతాభావం అయి ఉండొచ్చు
- యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు
- ప్రధాని నరేంద్ర మోదీ




## భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ
- రాబోయే కాలంలో పెట్రోల్, డీజిల్ వంటి సాంప్రదాయ ఇంధనాలను హైడ్రోజన్ భర్తీ
- రాబోయే కాలంలో రవాణా, పరిశ్రమ మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలు, బయో ఇంధనం, హైడ్రోజన్‌పై ఆధారపడి ఉంటుంది
- శిలాజ ఇంధనాలపై ఆధారపడడం ఇక అంతమవుతుంది



## తెలంగాణ ఇచ్చిన పార్టీ థర్డ్ గ్రేడ్ పార్టీనా?

- తెలంగాణ ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెసే
- 'మా పార్టీ పెట్టిన ఉపరాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది
- సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు.
- తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు
- లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బు ఉందని కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని థర్డ్ గ్రేడ్ పార్టీ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెసేనని, మీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా? - మిగతా3లో

### గ్రామ సచివాలయాల్లో అవుట్ సోర్సింగ్ ద్వారా

# పోస్టుల భర్తీ

- విట్, ఎస్ఆర్ఎం యూనివర్శిటీలకు అదనంగా వంద ఎకరాలు
- అమరావతి నిర్మాణ పనులకు రూ.904.00 కోట్లకు ఆమోదం
- మంత్రివర్గ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 2,778 పోస్టులను డిప్యుటేషన్, అవుట్ సోర్సింగ్ విధానంతో భర్తీ చేసేందుకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గురువారం సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూమి (వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు) చట్టం, 2006 (%ఛీ%అఔఅ చట్టం) రద్దు చేసే నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు చట్టం, 2016, ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 2014, ఆంధ్రప్రదేశ్ టౌన్ ప్లానింగ్ చట్టం, 1920 %-% ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీలు చట్టం, 1965లకు కొన్ని సవరణలు చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ఆమోదం వలన - మిగతా3లో

# జగన్ మద్దతే బీజేపీకే!




- బీజేపీ కేంద్ర నాయకత్వానికి కూడా జగన్ పట్ల సానుకూల వైఖరి ఉందంటారు
- మరొకవైపు కాంగ్రెస్ కు శత్రువు కావడంతో సహజంగానే తనకు మిత్రుడిగా జగన్‌ను బీజేపీ భావిస్తుంది
- అలాగే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ మద్దతు ఇస్తూ వస్తుంది.
- తాజాగా మరోసారి ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి
- ఇండి కూటమి ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, గుంటూరు**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోక పోయినా పరోక్షంగా తన సంబంధాలను కొనసాగిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెడుతున్న ప్రతి బిల్లుకు వైసీపీ ఆమోదిస్తుంది. అలాగే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ మద్దతు ఇస్తూ వస్తుంది. అధికారంలో లేనప్పుడు, ఉన్నప్పుడు కూడా జగన్ బీజేపీతో సఖ్యతగానే ఉంటూ వస్తున్నారు. బీజేపీ కేంద్ర నాయకత్వానికి కూడా జగన్ పట్ల సానుకూల వైఖరి ఉందంటారు. మరొకవైపు కాంగ్రెస్ కు శత్రువు కావడంతో సహజంగానే తనకు మిత్రుడిగా జగన్ ను బీజేపీ భావిస్తుంది. అందుకే జగన్‌పై నమోదయిన అనేక కేసులు నేటికీ ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని తెలుగుదేశం - మిగతా3లో

### 65 లక్షల మంది మహిళల


## ఉచిత ప్రయాణం

- లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులిచ్చేందుకు యోచిస్తున్నాం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- స్త్రీశక్తి పథకం సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించిన ఆరు రోజుల్లోనే రాష్ట్రంలో 65 లక్షల మందికిపైగా మహిళలు ఉచిత బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు ఇచ్చేందుకు యోచిస్తున్నామని పేర్కొన్నారు. సూపర్-6లో - మిగతా3లో





## మన రాకెట్‌లో.. మన వ్యోమగామి..

- త్వరలో అంతరిక్షంలోకి వెళ్తాడు
- ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా
- అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిది
- క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడి
- అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి

## బీఆర్ నాయుడు మూల్యం చెల్లించుకోక తప్పదు



- టీటీడీలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి భూమన కరుణాకర్‌రెడ్డి
- అలాంటి వ్యక్తి గురించి మాట్లాడే హక్కు బీఆర్ నాయుడికి ఏమాత్రం లేదు
- జుట్టు తెప్పిస్తామని, మోకాళ్ల నొప్పులు తగ్గిస్తామని మోసం చేశారు
- బీఆర్ నాయుడు చీటర్. బ్రోకర్ రాజకీయాలు చేసే వ్యక్తి
- మాజీ మంత్రి అంబటి రాంబాబు

# ముగిసిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 21:**
కుప్పం పట్టణంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలు గురువారం నాటితో ముగిసింది. ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా చివరి రోజు స్వామివారి విగ్రహాన్ని ఊరేగించడం జరిగింది. పట్టణంలోని ప్యాలెస్ వద్ద ప్రారంభమైన స్వామివారి ఊరేగింపు కార్యక్రమం శ్రీ కృష్ణ కొలువు ప్రాంగణం ప్యాలెస్ రోడ్ నుండి బయలుదేరి ప్యాలెస్ రోడ్ మీదుగా, నేతాజీ రోడ్డు, చిత్తరంజన్ స్ట్రీట్, టిబి రోడ్, గాంధీ సర్కిల్, రామచంద్రా రోడ్, ముత్తు మరెమ్మ గుడి వీధి, పబ్లిక్ స్కూల్ మీదగా తిరిగి మరలా శ్రీ కృష్ణ కొలువు ప్రాంగణానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ త్రిమత ఏకైక గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీర్వాదంతో కృష్ణాష్టమి వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి మహిమలు ప్రజలకు తెలిసేలా జరిగిన కృష్ణాష్టమి వేడుకలను జయప్రదం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు కృష్ణారెడ్డి, ప్రకాష్, శరవణ, నాగరాజు, దేవరాజు, కృష్ణ, చరణ్, కుమార్, రాము, రాజ్ కుమార్, పార్థసారథి, వెంకటేష్, శాంతమూర్తి, గోవిందరాజులు, ఇందిరా, సంగీత, మరియమ్మ, వాణి, రాధా, వెంకట లక్ష్మి, మైత్రి, యశస్విని, వెంకటమ్మ, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా

# కృపాలక్ష్మి నాయకత్వం కొనసాగుతుంది

**కొంతమంది సోషల్ మీడియాలో పిడిఎఫ్ పేపర్లో అసత్య ఆరోపణలు చేయడం పద్ధతి కాదు..**
**అనవసరంగా తప్పుడు ఆరోపణలు చేస్తే సోషల్ మీడియాపై పిడిఎఫ్ పై చట్ట పరంగా ముందుకెళ్తాం...**
**గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో అందరూ కృపా లక్ష్మి వైపే ఉన్నారు.**
**ఎస్ ఆర్ పురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్**




**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 21:**
మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కృపా లక్ష్మి నాయకత్వంలోనే మేము అందరూ ఐక్యంగా ముందుకు సాగుతాం 20 29 ఎన్నికల్లో కృపా లక్ష్మిని అందరూ కలిసికట్టుగా భారీ మెజారిటీతో గెలిపించు కుంటాం అని ఎస్ఆర్ పురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్ అన్నారు. గురువారం ఎస్ఆర్ పురం మండలం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ కృపా లక్ష్మి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్త నుంచి నాయకుల వరకు అండగా ఉన్నారని ఆమె ఏ చిన్న సమస్య వచ్చినా వారి ఇంటికి వెళ్లి వారి సమస్యను స్వీకరించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నారు. కార్యకర్తలకు అండగా మన నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి ఉన్నారు దీనిని కొంతమంది, జీర్ణించుకోలేక కొన్ని సోషల్ మీడియాలో పిడిఎఫ్ పేపర్లలో లేనిపోనివి రాయడం మంచి పద్ధతి కాదు అని తెలిపారు. అలాగే మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మ తనయుడు హరికృష్ణ అనవసరంగా కొంతమంది నాయకులతో నాకే ఇంచార్జి బాధ్యత ఇస్తున్నారని పిడిఎఫ్ లో సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేసి రాపిస్తున్నారు ఇది మంచి పద్ధతి కాదు.. కృపా లక్ష్మి ఏ విధంగా పార్టీ కార్యకర్తలకు కోసం పార్టీ బలోపేతం కోసం కష్టపడుతున్నదో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అన్ని తెలుసు ఇక్కడ ఎవ్వరు కుట్రలు చేసినా కృపా లక్ష్మి అదరదు బెదరదు అర్థం చేసుకుంటే మంచిది అని వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య పుల్లూరు హరిప్రసాద్ రెడ్డి, ఆర్‌ఏఎన్ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# శాంతి కమిటీ ర్యాలీలో సమైక్యంగా వచ్చిన ప్రజలు





**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 21:**
వీ.కోట మండలం, వీ.కోట పట్టణంలో గత సంవత్సరం జిల్లా కలెక్టర్, జిల్లా సూపర్డెంట్ ఆ పోలీస్ అధ్యక్షతన ఆధ్వర్యంలో వీకోట పట్టణంలో ఏర్పడిన పీస్ కమిటీ, ఈ కమిటీ ఆధ్వర్యం లో మండలంలోని అన్ని రాజకీయ నాయకులు,స్థానిక ప్రజలు, స్థానికకులు మత సంఘాలు, రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ మరియు స్థానిక వీకోట విలేకరుల సమూహంతో ఈరోజు పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎగువ చెక్పోస్ట్ ఎన్టీఆర్ సర్కిల్ నుండి వైయస్సార్ సర్కిల్, మసీదు వీధి, బజారు వీధి గుండా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది, ఈ ర్యాలీలో హిందూ ముస్లిమ్స్ బాయ్ బాయ్ రామ్ రహీం ఏక్ హై అంటూ నినాదాలు చేస్తూ మనమందరం కలిసి మనసి ఒక్కడిగా నడవాలని, హిందువు ముస్లిం అనే తేడా లేదు అని మనమంతా భారతీయులమని, భరతమాత ముద్దు బిడ్డలం అని కావున మనం మన వి. కోట లో ఐకమత్యంగా ఉంటూ శాంతిని నెలకొల్పాలని అందరూ కొనియాడారు. ఈ ర్యాలీలో రాగ శ్రీ దివ్య పాఠశాల విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచినారు.

# డిఆర్ సి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం

**వరిలో సమగ్ర సస్యరక్షణ పాటించడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చు.**





**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 21:**
వరదయ్యపాలెం మండలంలోని సంత వేలురు గ్రామంలో రైతులకు పియం ఆర్కేవివై పథకంలో భాగంగా డిఆర్సి, తిరుపతి వారు శిక్షణా కార్యక్రమము నిర్వహించినారు. డిఆర్సి వ్యవసాయ అధికారి కె.వి. శ్రీనివాస్ వరి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు రైతులు పాటించవలసిన విధానము గురించి వివరించినారు. రైతులు తప్పనిసరిగా రబీ పంటలో పాటించవలసిన నారు జాగ్రత్తలు అయిన నారు కొసలు త్రుంచి నాటడం, నారు మధ్యలో గుళికలు వాడడం, మొము పిప్పి సమస్యకు 25 రోజులనుంచి 5.సార్లు ట్రైచోగ్ కార్డుల విడుదల తేదీ, మిడ్ సీజన్ డ్రైనేజీ పాటించడం, లింగాకర్షక విరలు వాడడం, వెలుతురు ఎరలు వాడడం, పొలం పరిసుభ్రం పాటించడం, ఆఖరి అస్త్రంగానే పురుగు మందులు వాడడం గురించి వివరించినారు. మండల వ్యవసాయాధికారిణి గౌరి రైతులకు పిఎం ఓ యస్ కిట్లు, ఈ-క్రాప్ బుకింగ్ డిపార్ట్ మెంట్ రాయితీల గురించి వివరించినారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కవిత, భరత్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక ఎదుగుదలకు చేతివృత్తులే భరోసా రాస్



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 21:**
శ్రీకాళహస్తి పానగల్ రాస్ మహిళా వాణి కార్యాలయం నందు నేడు రాస్ జన శిక్షణా సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత బ్యూటీషియన్ కోర్స్ ఆరంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జన శిక్షణా సంస్థాన్ డైరెక్టర్ డాక్టర్ ఎం మోహన్ మాట్లాడుతూ జె ఎస్ ఎస్ ద్వారా ప్రతి సంవత్సరం 90 బ్యాచులకు వృత్తి శిక్షణలను ఉచితముగా అందించి. కేంద్ర ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్లను అందించడం జరుగుతుందని దీనిలో భాగంగా నేడు ఉచిత బ్యూటీషియన్ కోర్స్‌ని ఆరంభించామని మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే ప్రతి మహిళకి ఏదో రకమైన చేతి వృత్తులలో ప్రావీణ్యత తప్పక అవసరమని ఈ కోర్సుల వలన ఆదాయ మార్గాలను తెలియజేస్తూ పూర్తిగా నేర్చుకున్న వారికి బ్యాంకుల ద్వారా అనుసంధానం చేసి ఆర్థికంగా స్థిరపడడానికి అవకాశం కల్పిస్తామని కావున ప్రతి ఒక్కరు తప్పక సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణా సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, మీనా, రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, వినోద్, ముఖేష్, శబ్న, మీనా, రాజశేఖర్, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించిన

**ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు**



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 21:**
శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలం శ్రీకాళహస్తి నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి కర్మక్రియలు సంద ర్భంగా వారి చిత్రపటానికి ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, ఘన నివాళు లర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సాను భూతి తెలియజేశారు, వారితోపాటు వైసిపి నాయకులు పాల్గొని, వారి చిత్రపటానికి నివాళు లర్పించారు.

# కుల వృత్తులకు ఉచిత విద్యుత్ వెలుగులు

**రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,**



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 21:**
శ్రీకాళహస్తి కుల వృత్తులను ప్రోత్సహించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని. కుల వృత్తులను బలో పేతం చేయాలన్న లక్ష్యంతో సంప్రదాయ కుల వృత్తులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ వెలుగులు నింపుతోందని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు కొనియాడారు. గత ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన విధంగానే నేడు చంద్రబా బు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులు నిర్వహించు కునే సెలూన్లకు 200 యూనిట్ల విద్యుత్‌ను, అలాగే నేతన్నలకు చెందిన చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించే విధంగా ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. పేర్కొన్న ఉచిత విద్యుత్ రాయితీ సౌకర్యాలను అర్హులైన వారందరూ పొందేలా చూడమని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచించిన మేరకు గురువారం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు శ్రీకాళహస్తి పట్టణంలోని విద్యుత్ శాఖ అధికారులను కలిసి ఉచిత విద్యుత్ పథకం యొక్క వివరాలు తెలు సుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఏఒ నాగేశ్వరరావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణు లు నిర్వహించుకునే సెలూన్లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా వాడుకోవచ్చు అని, అందుకు గాను సదరు సెలూన్ నిర్వాహకుడు సమర్పించవలసిన పత్రాల వివరాలను తెలియజేశారు. అలాగే, నేత కార్మికులు నిర్వహించే చేతి మగ్గాలకు మరియు మర మగ్గాలకు అందించే ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేయడానికి ఏయే పత్రాలు అవసరమౌతాయి అనే విష యాన్ని నాగేశ్వరరావు సవివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని నాయీ బ్రాహ్మణ సోద రులు నిర్వహించుకునే అన్ని సెలూన్లకు, నేత కార్మికులకు చెందిన మగ్గాలకు ఉచిత విద్యుత్ పథకం వంద శాతం అమలయ్యేలా చూడాలన్న సుధీర్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి,తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిజెపి ఓబీసీ మోర్చా నాయకుడు నాగశేషు, బిసి విభాగం నాయకులు గంగనపల్లి రమేష్, డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 21:**
శ్రీకాళహస్తి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 58వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, తొట్టం బేడు మండలం ప్రధాన కార్యదర్శి దినేష్, మనీ, నవీన్, ముని చంద్ర, చందు, సాయి, ముని కుమార్, రాజా, ముని వీర మహిళ బత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్యాలు కార్మికుల కడుపు కొట్టొద్దు

**ప్రోత్సాహక చెల్లింపులు నిలిపివేయొద్దంటూ సిఆర్ఎస్ కార్మికుల ధర్నా**



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 21 :**
తిరుపతి రైల్వే క్యారేజీ రిపేర్ షాప్ ప్రధాన గేటు వద్ద గురువారం కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులఇన్సెంటివ్ను (ప్రోత్సాహక చెల్లింపు) నిలిపి వేసేందుకు యాజమాన్యం చేస్తున్న కుట్రను నిరసిస్తూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ఐటీఇఎస్ రివ్యూ రిపోర్ట్ 2024 ను అడ్డుపెట్టుకొని ప్రతి నెల ఇస్తున్న 50% ఇన్సెంటివ్ ను తగ్గించాలనే కుట్రను కార్మిక సంఘాలు సంఘటితంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. క్యారేజ్ రిపేర్ షాప్ లో ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్యం తీసుకుం టున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైల్వే ఎంప్లాయిస్ యూని యన్ కార్యదర్శి బాబు మాట్లాడుతూ రైల్వే క్యారేజ్ రిపేర్ షాప్ లో యాజమాన్యం కార్మికుల కడుపు కొట్టే విధంగా నిర్ణయాలు తీసుకుంటు న్నారని ఆరోపించారు. రైల్వే ఎంప్లాయి సంగ్ చైర్మన్ మునయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని సంఘాలు సంఘటితం గా ఉద్యమిస్తేనే న్యాయం జరుగుతుందని కార్మికులకు పిలుపునిచ్చారు. జేఏసీ ఐక్యత ఇకపై బలపడేలా ఐక్యమత్యంతో పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే కార్మిక సంఘాల జేఏసీ ముఖ్య నాయకులు సదాశివరెడ్డి,వెంకటరమణ సతీష్, ఉదయ్ రత్నం, గంగన్న,శేషప్ప, పద్మనాభరెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### రాజనాల బండ హుండీ ద్వారా

# రూ 4.13 లక్షల ఆదాయం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు 21:**
సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల పండ హుండీ ద్వారా రూ 413240 ఆదాయంగా సమకూర్నట్లు టిటిడి సూపరిండెండెంట్ నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఇటీవల రాజనాల బండపై జరిగిన తిరుణాల సందర్భంగా ఆలయంలో ఉంది, ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జూనియర్ అసిస్టెంట్ శ్రీ హర్ష టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ పుంగనూరు టెంపుల్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఆరోగ్య సిబ్బందికి ఘనంగా వీడ్కోలు




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగష్టు 21:**
స్థానిక ఆరోగ్య కేంద్రంలో బదిలీపై వెళ్లిన ఆరోగ్య సిబ్బందికి ఘన వీడ్కోలు లభించింది, వైద్యాధి కారిని మోనా ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గర్భవతులకు సీమంతాలు చేశారు. అదేవిధంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలు అందించారు. వీటితోపాటు బదిలీపై ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి స్వాగత పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు. అలాగే వృత్తిలో ప్రతిభ కనబరిచిన ఏఎన్ఎం మదనపల్లి రుక్మిణికి ప్రోత్సాహక అవార్డును అందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు మాతా శిశు సంరక్షణ వ్యాధి నిరోధక టీకాలు వేయించడం వంటి వాటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వైద్యాధికారిని మోనా ఆమెను మెమెంటోతో సత్కరించారు. పలువురు ఆరోగ్య సిబ్బంది రుక్మిణిని అభినందించారు.

# గ్రామ సచివాలయాల్లో అవుట్ సోర్సింగ్ ద్వారా పోస్టుల భర్తీ

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ లాండ్ (కన్వర్షన్ ఫర్ నాన్%–%అగ్రికల్చరల్ పర్పసెస్) చట్టం, 2006 రద్దు చేయడం వలన ఏర్పడే చట్టపరమైన అంతరాన్ని పూరించేందుకు మరియు వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్చడంలో ఏకరూప ప్రక్రియను నెలకొల్పేందుకు ప్రధాన పట్టణాభివద్ధి చట్టాలలో ఎక్సటర్నల్ డెవలప్‌మెంట్ చార్జీలను కలుపుతూ సవరణలు చేయడం జరుగుతుంది. ఈ సవరణల ద్వారా రాష్ట్రంలో ప్రధాన ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివద్ధికి అవసరమైన నిధుల సేకరణకు ఒక వ్యవస్థీకత విధానం ఏర్పడి, పెద్ద రోడ్లు, ఫ్లైఓవర్లు, ప్రాంతీయ పార్కులు మరియు ఇతర నగర సౌకర్యాల అభివద్ధికి సహాయపడుతుంది. గుంటూరులో తెలుగు దేశం పార్టీ కార్యాలయానికి 2954 చదరపు గజాల మునిసిపల్ భూమిని 33 సంవత్సరాల ఎకరానికి రూ.1,000 చొప్పున అద్దె వసూలు చేసే పద్ధతిలో ఇవ్వడానికి, 99 సంవత్సరాల వరకు పొడిగింపు చేసుకునే విధంగా అవకాశం కల్పిస్తూ అద్దెకు ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అమరావతి క్యాపిటల్ సిటీ, ఆంధ్రప్రదేశ్‌లో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ కింద గ్రామ పంచాయతీలలోని ల్యాండ్ పూలింగ్ సిస్టమ్ లోని జోన్లలో మౌలిక సౌకర్యాల అభివద్ధికి, ఏడు సంవత్సరాల నిర్వహణ మరియు రక్షణతో ఇంజనీరింగ్, ప్రొక్యూర్మెంట్ మరియు కన్స్ట్రక్షన్ ఉఇ మోడ్ కింద జోన్ వారీగా టెండర్లను ఆహ్వానించేందుకు అనుమతినిస్తూ "అభివద్ధి మౌలిక సదుపాయాల కార్యక్రమం" కోసం రూ.904.00 కోట్లకు పరిపాలనా ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. టెండర్ల ఆహ్వాన ఆమోదం వలన అమరావతి నిర్మాణ పనులు వేగవంతమయ్యేందుకు, మౌలిక వసతుల కల్పన త్వరితగతిన చేపట్టేందుకు వీలు కలుగుతుంది. అమరావతిలో ప్రపంచ స్థాయి విద్యాసంస్థల ఏర్పాటుకై చేస్తున్న స్థల సేకరణ, అభ్యున్నతి, మౌలిక వసతుల కల్పనకు, విద్యా వ్యాప్తికి ఉపయోగపడుతుంది. విట్, ఎస్ఆర్ఎం విద్యా సంస్థల విస్తరణకు ఒక్కొక్క విద్యా సంస్థలకు అదనంగా మరో 100 ఎకరాల చొప్పున ఇవ్వనున్నారు. గ్రామ/వార్డు సెక్రటేరియట్‌లో 2778 పోస్టులను డిప్యుటేషన్/ అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం



తెలిపింది. కాకినాడ జిల్లా గండేపల్లి మండలంలోని తల్లూరు గ్రామంలో తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని కిలోమీటర్ 45.195 వద్ద తోట మెయిన్ కెనాల్‌లో ప్రస్తుతం ఉన్న ౹ ఇ ప్రెషర్ మెయిన్‌ను %వీ% ప్రెషర్ మెయిన్‌తో మార్చే పనికి టెండర్లను ఆహ్వానించి మరియు రూ.5167.80 లక్షలకు పరిపాలనా ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ టెన్నిస్ ప్లేయర్ శ్రీ సాకేత్ సాయి మైనేనికి స్పోర్ట్స్ కోటా కింద డిప్యూటీ కలెక్టర్ (గ్రూప్%–%ఐ సర్వీసెస్) గా ఉద్యోగం ఇవ్వడానికి అౕ (అపాయింట్మెంట్స్ టు పబ్లిక్ సర్వీసెస్ అండ్ రేషనలైజేషన్ ఆఫ్ స్టాఫ్ ప్యాటర్న్ అండ్ పే స్ట్రక్చర్) చట్టం, 1994 (చట్టం 2 ఆఫ్ 1994) లోని సెక్షన్ 4ను సవరించేందుకు అౕ శాసనసభ బిల్లు ప్రవేశపెట్టే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. శ్రీ సాకేత్ సాయి మైనేని 2014లో దక్షిణ కొరియాలోని ఇంచియాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతకాన్ని మరియు పురుషుల డబుల్స్‌లో రజత పతకాన్ని సాధించారు. అలాగే 2016 మరియు 2019 సంవత్సరాల్లో జరిగిన ఆసియా క్రీడల్లో 2 స్వర్ణ పతకాలు మరియు 2 రజత పతకాలను సాధించారు. మొత్తంగా 15 అంతర్జాతీయ ఛాలెంజర్ టైటిల్స్ మరియు 28 అంతర్జాతీయ ఫ్యూచర్ టైటిల్స్ గెలుచుకున్నారు. వీరి అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా 2017లో ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు ప్రదానం చేయబడింది. భారతదేశానికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి క్రీడా రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా వీరిని రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా నియమించాలని ప్రతిపాదించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర ప్రయోజనాలకు భూమి మార్పు చట్టం, 2006ను రద్దు చేసే డ్రాఫ్ట్ బిల్లు ఆమోదం కోరే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను ప్రోత్సహించే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా, 2006 చట్టం కింద మార్పిడికి అనుమతి పొందే ప్రక్రియ గజిబిజిగా, అనవసరమైన విధానపరమైన సంక్లిష్టతలతో కూడుకున్నదిగా పరిగణించబడుతోంది. ప్రస్తుత పరిపాలనా ప్రక్రియలు మరియు మరింత పౌర%–%కేంద్రిత విధానం యొక్క అవసరం నియంత్రణ వ్యవస్థల సరళీకరణను అవసరం చేస్తుంది. ఈ రద్దు నియంత్రణ విధుల అధిక్రమణను నివారించి, ఇతర ప్రస్తుత చట్టాల చట్రంలో భూమి అభివద్ధికి మరింత సమర్థవంతమైన మరియు సరళమైన ప్రక్రియను సులభతరం చేస్తుంది.

చిత్తూరు జిల్లా కుప్పంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం అభివృద్ధి కోసం పిపిపి కన్సెషనర్ సేకరణను ప్రారంభించడానికి అౕ విమానాశ్రయానికి ఆమోదం కోసం ముసాయిదా ఖఊ్కని ఆమోదించడం మరియు ఏ?ఈఇౕ రుణాన్ని ఉపయోగించుకుని భూసేకరణ %–% యుటిలిటీల బదిలీ ప్రక్రియను పూర్తి చేయడం మరియు ప్రతిపాదిత విమానాశ్రయం కోసం బాహ్య మౌలిక సదుపాయాల కల్పనకై మౌలిక వసతులు మరియు పెట్టుబడులు శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. నారావారిపల్లిలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 50 పడకల సిహెచ్‌సిగా అప్‌గ్రేడ్ చేయడానికి మరియు ఎటువంటి ఆర్థిక చిక్కులు లేకుండా ఇప్పటికే మంజూరు చేయబడిన పోస్టుల స్థానంలో (18) అదనపు పోస్టుల కల్పనకై వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## 'బీఆర్ నాయుడు మూల్యం చెల్లించుకోక తప్పదు'




**తాడేపల్లి:** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిపై మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీటీడీలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి భూమన కరుణాకర్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తి గురించి మాట్లాడే హక్కు బీఆర్ నాయుడికి లేదని అన్నారాయన. జుట్టు తెప్పిస్తామని, మోకాళ్ల నొప్పులు తగ్గిస్తామని మోసం చేశారు. టీఆర్‌రీ రేటింగ్స్ కోసం టీవీ5లో అశ్లీల ప్రోగ్రామ్‌లు వేయలేదా?.. అసలు శ్రీవారి టికెట్లు బ్లాక్‌లో అమ్ముతుంటే చర్యలేవీ? అని బీఆర్ నాయుడిని అంబటి రాంబాబు ప్రశ్నించారు. బీఆర్ నాయుడు చీటర్. బ్రోకర్ రాజకీయాలు చేసే వ్యక్తి. బాబు భజన చేసి టీటీడీ చైర్మన్ అయ్యాడు. కాలు పెట్టగానే తిరుమలలో ఆరుగురు భక్తులు చనిపోయారు. దైవాన్ని అడ్డుపెట్టుకుని బీఆర్ నాయుడు వ్యాపారం చేస్తున్నాడు. తిరుమల ప్రతిష్టను దెబ్బ తీస్తున్నాడు. గోవింద నామస్మరణ మరిచి దూషణలు చేస్తున్నాడు. అందుకు తగిన మూల్యం త్వరలోనే చెల్లించుకుంటాడు అని అంబటి అన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఎమ్మెల్యే రాజశేఖర్ ఫారెస్ట్ సిబ్బందిపై దాడి చేశారు. ఏం చర్యలు తీసుకున్నారు?. అరెస్ట్ చేసి జైలుకు పంపాల్సిందే అని అంబటి డిమాండ్ చేశారు. హోంమంత్రి మైక్ ముందే మాట్లాడతారా? యాక్షన్ తీసుకుంటారా?. అమరావతి మునకపోతే హైవేకి గండి ఎందుకు కొట్టారు? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని అంబటి నిలదీశారు.

## 65 లక్షల మంది మహిళల ఉచిత ప్రయాణం

-మొదటిపేజీ తరువాయి

భాగంగా తీసుకువచ్చిన స్త్రీశక్తి పథకం విజయవంతమైందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తర్వాత మంత్రి విలేకరులతో మాట్లాడారు. స్త్రీశక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని అన్నారు. కొండ (ఘాట్ రోడ్) ప్రాంతాల్లోనూ ఉచిత బస్సు సేవలందిస్తున్నామని చెప్పారు. తిరుమలకు కూడా ఉచిత బస్సు ప్రయాణం అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని, సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే సానుకూల ప్రకటన వెలువరించనున్నామన్నారు. రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. త్వరలో ఆర్టీసీ కండక్టర్ పోస్టులనూ భర్తీ చేస్తామన్నారు. ఆర్టీసీని బలోపేతం చేస్తున్నామని, సంస్థ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే పాల్గొన్నారు.

## జగన్ మద్దతే బీజేపీకే!

-మొదటిపేజీ తరువాయి

పార్టీ నేతలు కూడా బహిరంగంగానే ఆరోపిస్తారు. తాజాగా మరోసారి ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి. ఇండి కూటమి ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. ఈ నెల 21వ తేదీన నామినేషన్లకు తుది గడువు కావడంతో ఇండి కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపాలని ప్రయత్నిస్తుంది. అయితే వైసీపీకి రాజ్యసభలో ఏడుగురు, లోక్ సభలో నలుగురు సభ్యుల బలం ఉంది. మొత్తం పదకొండు మంది సభ్యులు ఉండటంతో జగన్ సహజంగానే ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. ఇప్పటికే కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేసి జగన్ తో మాట్లాడారు. తమకు మద్దతివ్వాలని అభ్యర్థించారు. తాను పార్టీ నేతలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెబుతానని జగన్ చెప్పినప్పటికీ నిర్ణయం బీజేపీ వైపు ఉంటుందన్నది అందరికీ తెలిసిందే. రాహుల్ పై విమర్శలు జగన్ ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా విమర్శలు చేశారు. చంద్రబాబు, రాహుల్ గాంధీ హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారంటూ ఆరోపించారు. అలాగే ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మాణికం ఠాగూర్ జగన్ పై చేసిన విమర్శలతో పాటు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా జగన్ కు శత్రువుగా మారడంతో ఆ పార్టీ పక్షాన నిలబడే అవకాశం ఎంత మాత్రం ఉండదు. అందుకే అందులోనూ ఎన్డీఏకు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో గెలవగల బలం కూడా ఉంది. ఈ నేపథ్యంలో జగన్ బీజేపీని కాదని ఇండి కూటమి వైపు నిలబడే ఛాన్స్ లేదన్నది ఓపెన్ సీక్రెట్. కాకుంటే పార్టీ నేతల అభిప్రాయం తీసుకుని ప్రకటిస్తామని చెప్పడం మాత్రం కేవలం నామమాత్రమేనని అందరికీ తెలిసిందే. 2014కు ముందు పార్టీ పెట్టిన తర్వాత బీజేపీ నాయకత్వం నేరుగా జగన్ తో పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నించిందన్న ప్రచారం అప్పట్లో బాగానే జరిగింది. అయితే జగన్ ఆ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించారు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి వైసీపీ పార్టీ పెట్టడంతో పాటు తనను పదహారు నెలల పాటు జైలులో ఉంచారన్న కసి ఆయనలో ఇప్పటికీ ఉంది. అందుకే జగన్ నిర్ణయం బీజేపీకే అనుకూలంగా ఉండనుంది. ఏపీ రాజకీయాలను పరిశీలించిన వారికి ఎవరికైనాజగన్ బీజేపీకి మిత్రుడేనని చెబుతారు. రాజకీయ పరిణామాలు ఎలా ఉన్నప్పటికీ జగన్ మాత్రం కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉండే అవకాశమయితే అసాధ్యమన్నది వాస్తవం. అందువల్ల బీజేపీకి జగన్ ఇప్పుడే కాదు.. ఎప్పటికీ మిత్రుడేనని ఖచ్చితంగా చెప్పాలి.

## భారీగా తగ్గనున్న మద్యం షాపుల లైసెన్సులు

**విజయవాడ :** కొత్త బార్ పాలసీలో భాగంగా బార్ లైసెన్స్ ఫీజులు, దరఖాస్తు రుసుములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా తగ్గించింది. లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాల్లో చెల్లించేందుకు సైతం అవకాశం కల్పించింది. ఈ మార్పులు వల్ల ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటారు. లైసెన్స్ ఫీజు, అప్లికేషన్ ఫీజుల తగ్గింపు వివరాలను ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ మంగళవారం ప్రకటించారు. తాజాగా జీవో ప్రకారం ఏపీలో మొత్తం 840 బార్లకు లైసెన్సులు జారీ చేస్తారు. 10 శాతం బార్‌లను గీతకులాలకు కేటాయించడంతో పాటు లైసెన్స్ ఫీజులో వారికి 650 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. కడపలో బార్ లైసెన్స్ ఫీజు రూ.1.97 కోట్లు వసూలు చేయగా, అనంతపురంలో రూ.1.79 కోట్లు, తిరుపతిలో రూ.1.72 కోట్లు, ఒంగోలులో రూ.1.40 కోట్లు ఉండేది. ఏపీలో కొత్త బార్ పాలసీ విధానం ద్వారా ప్రస్తుతం ఈ నగరాల్లో ఫీజు రూ.55 లక్షలకు తగ్గించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు పట్టణంలో ఫీజు రూ.71 లక్షల నుండి రూ.35 లక్షలకు తగ్గించారు. ప్రభుత్వం జనాభా ఆధారంగా బార్ లైసెన్స్ ఫీజును ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. 50 వేల వరకు జనాభా ఉన్న పట్టణాల్లో ఫీజు రూ.35 లక్షలు, 50 వేల నుంచి 5 లక్షల మధ్య జనాభా ఉన్న పట్టణాల్లో రూ.55 లక్షలు, 5 లక్షలకుపైగా జనాభా ఉన్న నగరాల్లో రూ.75 లక్షలుగా నిర్ణయించారు. ఈ రేట్లు రిటైల్ ం4 దుకాణాలతో పోలిస్తే సుమారుగా 26 శాతం నుండి 48% వరకు తక్కువ అని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. దరఖాస్తు రుసుములో సైతం ఏపీ ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా దరఖాస్తు రుసుము రూ.5 లక్షలుగా నిర్ణయించారు. గత పాలసీలో, రాష్ట్రంలోని 90 శాతం పట్టణ స్థానిక సంస్థల్లో బార్‌లకు రూ.5 లక్షలకుపైగా అప్లికేషన్ ఫీజు చెల్లించాల్సి వచ్చేది. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, గుంటూరు, నెల్లూరు వంటి నగరాల్లోని 362 బార్లకు రూ.10 లక్షల చొప్పున దరఖాస్తు రుసుము చెల్లించాల్సి వచ్చేది. చీరాల, బాపట్ల, ఒంగోలు, మదనపల్లె వంటి మున్సిపాలిటీల్లోని 399 బార్లకు రూ.7.5 లక్షలుగా రుసుము ఇప్పుడు రూ.5 లక్షలుగా నిర్ణయించినట్లు కమిషనర్ వివరించారు. కొత్త బార్ పాలసీ ప్రకారం, బార్ లైసెన్సులు ఇకపై బహిరంగ లాటరీ విధానం ద్వారా కేటాయించనున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. దీని ద్వారా ఆరోగ్యకరమైన పోటీ ఉంటుందని కమిషనర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. పూర్తిగా పారదర్శకంగా డ్రా ఆఫ్ లాట్స్ విధానం ద్వారా అన్ని బార్ లైసెన్సులను కేటాయిస్తారు. ప్రతి బార్‌కు కనీసం 4 చెల్లుబాటు అయ్యే దరఖాస్తు ఫారాలు ఉండాలని, తద్వారా పోటీ పెరగడంతో పాటు అడ్డదారుల దరఖాస్తులు తగ్గుతాయని సర్కార్ భావిస్తోంది. తెలంగాణలో బార్‌ల కేటాయింపులో ఒక్కో బార్‌కు 131 దరఖాస్తులు వచ్చాయి. ఇటీవల ఏపీలో రిటైల్ షాప్‌ల కేటాయింపులో ఒక్క మద్యం దుకాణానికి సగటున 26 అప్లికేషన్లు

# అవినీతి చేయడంలో..మంత్రులకు చంద్రబాబే 'ఇన్స్పిరేషన్'

-మొదటిపేజీ తరువాయి

మంత్రి అచ్చెన్నాయుడి అవినీతికి సహకరించలేదనే కారణంతోనే ఆగ్రోస్ జీఎం రాజమోహన్‌ని ఈ ప్రభుత్వం బదిలీ చేసి, ఆయన స్థానంలో అవినీతి కేసులున్న జూనియర్ అధికారిని నియమించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇంకా ఆయనేమన్నారంటే... కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక నిజాయితీగా పనిచేసే అధికారులకు కనీస గౌరవం లేకుండా పోతోంది. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తన అవినీతికి సహకరించలేదనే కారణంతో సీనియర్ అధికారి ఏపీ ఆగ్రోస్ జీఎం రాజమోహన్‌ను బదిలీ చేసి, ఆ స్థానంలో అర్హత లేని చిన్న స్థాయి ఉద్యోగిని తెచ్చిపెట్టుకున్నారంటే నిజాయితీగా పనిచేసే ఉద్యోగులకు ఈ ప్రభుత్వం ఇస్తున్న ప్రయారిటీ ఏంటో అర్థమైపోతుంది.

వ్యవసాయ యంత్ర పరికరాల తయారీదారులతో మధ్యవర్తిత్వం నెరిపి తనకు మేలు జరిగేలా చేయాలని మంత్రి పేషీ నుంచి ఆగ్రోస్ జీఎం రాజమోహన్ కి తీవ్రమైన ఒత్తిడి వచ్చింది. కానీ దానికి ఆయన అంగీకరించకుండా సెలవుపై వెళ్లిపోవడంతో ఆయన స్థానంలో అవినీతి ఆరోపణలు, పెండింగ్ కేసులన్న జూనియర్ అధికారిని తీసుకొచ్చి నియమించడం చూస్తుంటే అవినీతికి ఈ ప్రభుత్వం ఏవిధంగా పెద్దపీట వేస్తుందో చెప్పకనే చెప్పింది. వ్యవసాయాధారిత రాష్ట్రంగా ఉన్న ఏపీలో రైతులకు ఏవిధంగా మేలు చేయాలో ఆలోచించాల్సిందిపోయి కమీషన్ల ద్వారా జేబులు ఎలా నింపుకోవాలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్కెచ్ వేసుకోవడం సిగ్గుచేటు. ఆగ్రోస్ జీఎం రాజమోహన్ బదిలీ



వెనుక ఏం కారణాలున్నాయో స్పష్టం చేయాల్సిన బాధ్యత అచ్చెన్నాయుడిపై ఉంది. మంత్రి అచ్చెన్నాయుడు ఎంతగా వేధించి ఉండకపోతే సీఎస్‌కి లేఖ రాసి మరీ ఆయన వెళ్లిపోతారు? సమర్థవంతమైన నిజాయితీగల అధికారులకు ఈ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా? ప్రజలకు మేలు చేయాలనుకున్న అధికారులను వేధించి ట్రాన్స్‌ఫర్లతో సన్మానిస్తారా? జరగని లిక్కర్ కుంభకోణాన్ని సృష్టించి వైయస్సార్సీపీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్న ఈ ప్రభుత్వం, అవినీతికి ప్రేరేపిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడిపై ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలి.

**ఉచిత పంటల బీమాను ఎత్తేశారు:**

వైఎస్సార్‌సీపీ హయాంలో అమలు చేసిన ఉచిత పంటల బీమాను కూటమి ప్రభుత్వం వచ్చాక ఎత్తివేసింది. గత వైఎస్ జగన్ పాలనలో ఏదైనా ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు పంట నష్టపోతే ప్రభుత్వం చెల్లించిన బీమా వల్ల వారికి పెద్దగా నష్టం లేకపోయేది. కానీ కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికొదిలేసింది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఉండటం లేదు. వరి, అరటి, మామిడి, మిర్చి, పొగాకు రైతులు తాము కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోయారు. అన్నదాత సుఖీభవ పేరుతో రైతుల్ని ఈ ప్రభుత్వం వంచించింది. కేంద్రం అందించే సాయంతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి రూ.20 వేలు చెల్లిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక కేంద్ర సాయంతో కలిపి రూ. 20 వేలు ఇస్తామని మాట మార్చారు. అధికారంలోకి వచ్చిన 14 నెలలుగా రైతులను ఈ ప్రభుత్వం దగా చేస్తూ వస్తోంది. కూటమి నాయకుల అవినీతి వ్యవహారాలను వైఎస్సార్‌సీపీ ప్రస్తావించినప్పుడు వాటికి సమాధానం చెప్పుకోలేక గత ప్రభుత్వం అంటూ ఏడాదిగా మాపై బురదజల్లుతూనే ఉన్నారు. పొద్దస్తమానం వైఎస్ జగన్ పేరు తల్చుకోకుండా కూటమి నాయకులకు రోజు కూడా గడవడం లేదు.

# మన బలం..బలగం అంతా అదే

ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా ఇచ్చిన 'మేడిన్ ఇండియా' పిలుపు దేశ పౌరులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. భారతీయ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించాలని, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో భారతీయుం.. భారత వస్తువులనే కొందాం అనే నినాదం విస్తృతమవుతోంది. జనంలోకి వెళ్తోంది. పండుగల వేళ.. ఇది శుభ పరిణామమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రాజ్యాంగం పౌరులకు హక్కులను అందించినట్లే, ప్రాథమిక బాధ్యతలను కూడా నిర్దేశించింది. రోడ్లు, డ్రైనేజీ బాగోలేక పోతే.. వ్యవస్థలను, అధికారులను, రాజకీయ నాయకులను తిట్టుకుంటాం. ఇలాగైతే దేశం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందంటూ ఆవేదన చెందుతాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. అయితే, మన హక్కుల కోసం ఎలాగైతే గొంతెత్తుతామో.. దేశానికి అవసరమైనప్పుడు మన వంతు కర్తవ్యం నిర్వర్తించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక బాధ్యతల గురించి చిన్నప్పుడు పాఠశాలలోనే చదువుకున్నాం. అయితే, ఆ బాధ్యతలను పాటించాలనే విషయం మర్చిపోతుంటాం. దేశానికి అండగా నిలబడాలని ప్రధాని నరేంద్ర మోదీ.. ఆగస్టు 15న ఎర్రకోట వేదికగా ప్రజలకు పిలుపునిచ్చారు. 'మేడిన్ ఇండియా' వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు. భారతీయ వస్తువులను వాడితేనే, దేశం ఆత్మ నిర్భరత సాధిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అయితే, దేశ అభివృద్ధిలో పౌరుల బాధ్యత కూడా కీలకమని ప్రధాని మోదీ గుర్తు చేశారు. 'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ఉద్యోగ అవకాశాలను సృష్టించడం సాధ్యమవుతుంది. ఈ బాధ్యతను ప్రతి పౌరుడు స్వీకరించాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో అనేక రంగాల్లో ఉత్పత్తులను తయారు చేస్తున్న స్థానిక బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. నిత్యావసర వస్తువుల నుంచి ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఔషధాల వరకు వివిధ రకాల ఉత్పత్తులను భారతీయ కంపెనీలు అందిస్తున్నాయి. వస్తువులు కొనుగోలు చేసే ముందు 'మేడ్ ఇన్ ఇండియా' లేబుల్‌ను తనిఖీ చేయడం ద్వారా స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వవచ్చు. 'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. ఈ చర్య దేశంలో డబ్బు రొటేషన్‌ను పెంచుతుంది, ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది, నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుంది. స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ పెరిగితే, కంపెనీలు ఉత్పత్తిని విస్తరించి, మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తాయి. ఇది దేశ జీడీపీని పెంచడమే కాక, రూపాయి విలువను బలోపేతం చేస్తుంది. అదనంగా, దిగుమతులపై ఆధారపడటం తగ్గడం వల్ల విదేశీ మారక నిల్వలు రక్షించబడతాయి. స్థానిక బ్రాండ్లకు మద్దతు ఇవ్వడం వల్ల కంపెనీలు ఆవిష్కరణలు, పరిశోధనలలో ఎక్కువ పెట్టుబడులు పెడతాయి, దీనివల్ల ఉత్పత్తుల నాణ్యత మెరుగవుతుంది. ఇది భారతీయ కంపెనీలను అంతర్జాతీయంగా పోటీపడే స్థాయికి తీసుకెళ్తుంది. చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులు, ముఖ్యంగా చవకైన ఎలక్ట్రానిక్స్, గ్యాడ్జెట్స్, భారతీయ మార్కెట్లో గణనీయమైన స్థానాన్ని ఆక్రమించాయి. ఇవి కొనుగోలు చేయడం వల్ల దేశ ఆర్థిక వనరులు విదేశాలకు వెళ్తాయి, స్థానిక కంపెనీలకు నష్టం కలుగుతుంది. దీనిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దిగుమతి వస్తువులకు బీఐఎస్ ప్రమాణాలను తప్పనిసరి చేస్తోంది. చైనా వస్తువులకు బదులుగా 'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా స్థానిక పరిశ్రమలను రక్షించడమే కాక, దేశ ఆర్థిక స్వావలంబనను పెంపొందించవచ్చు. 'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను కొనుగోలు చేయడం కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును రూపొందించే బాధ్యత. ప్రతీ కొనుగోలు నిర్ణయం దేశంలో ఉపాధి, ఆవిష్కరణ, ఆర్థిక స్థిరత్వంపై ప్రభావం చూపుతుంది. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ కొనుగోళ్లలో 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' తనిఖీ చేయడం ద్వారా పౌరులు తమ వంతు కషి చేయవచ్చు. ప్రధాని మోదీ ఆశయం సాకారం కావాలంటే, ప్రతి భారతీయుడు ఈ బాధ్యతను స్వీకరించాలి. ఈ బ్రాండ్స్ మాత్రమే కాకుండా.. మనం ఏ వస్తువు తీసుకున్నా.. దాదాపు భారతీయ కంపెనీలు దాన్ని తయారు చేస్తున్నాయి. వస్తువులు తీసుకునే ముందు దానిపై 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' చూడాలి. భారత్‌లో ఉత్పత్తి అయితే, ఇక్కడ 'మేడ్ ఇన్ ఇండియా' అని ఉంటుంది. ఆన్‌లైన్‌లో కూడా కంట్రీ ఆఫ్ ఆరిజన్ ఉంటుంది. విదేశీ బ్రాండ్స్ అయినా.. దానిపై మేడ్ ఇన్ ఇండియా అని ఉంటే.. ఆ వస్తువులు కూడా తీసుకోవచ్చు. మేడిన్ ఇండియా వస్తువులు కొంటే.. వాటికి డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా వాటిని కంపెనీలు ఎక్కువ ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. దీని కోసం ఆయా కంపెనీలు ఉద్యోగులను పెంచుకోవాల్సి ఉంటుంది. అలా ఉద్యోగులను నియమించుకుని కంపెనీలు ప్రొడక్షన్ పెంచితే.. ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉపాధి లభిస్తుంది. నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. ఎక్కువ మంది దగ్గర డబ్బులు ఉంటే.. ఎక్కువ వస్తువులు కొనుగోలు చేయొచ్చు. మేడిన్ ఇండియా' వస్తువు కొనాలనుకున్నప్పుడు.. కేవలం ఒక ప్రొడక్ట్ మాత్రమే కొనడం లేదనే విషయం గుర్తుంచుకోవాలి. ఆత్మ నిర్భర, సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన భారత్ కోసం ఒక్కో ఇటుక పేరుస్తున్నట్లే. ప్రపంచ దేశాలతో పోటీ పడి భారత్ సూపర్ పవర్‌గా ఎదగాలంటే.. మనం ఈ పని చేయక తప్పదు.

## బోయకొండ గంగమ్మ ధర్మకర్తల మండలికి దరఖాస్తులు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 21:**
శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యత్వానికి ఇప్పటి వరకు 57 దరఖాస్తులు అందినట్లు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. మండలంలోని గడ్డం వారి పల్లి పంచాయతీకీ చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రెడ్డి, వారి సుధాకర్ రెడ్డి, గురువారం అట్టహాసంగా తన దరఖాస్తు పత్రాలను ఈవో ఉపకమిషనర్ ఏకాంబరంకు అందించారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల రామచంద్రయ్య, తదితరులు దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. తొలుత వారందరూ తమ దరఖాస్తు ఫారాలను శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ పాదాల చెంత ఉంచి విశేష పూజలు చేశారు. అనంతరం ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో అధికారులకు తమ దరఖాస్తు ఫారాలను అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల తర్వాత బోయకొండ గంగమ్మ ఆలయ ధర్మకర్తల మండలి నియామకా నికి నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా ఆశావహురుల సంఖ్య అధికంగా ఉంది.

## బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యత్వం కోసం ఎస్ కే రమణారెడ్డి దరఖాస్తు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 21:**
శక్తిక్షేత్రం బోయకొండ ధర్మకర్తల మండలి అభ్యర్థిత్వం కోసం బోయకొండ మాజీ చైర్మన్ శ్రీ హరిహర హనుమదీశ్వర అయ్యప్ప శ్రీసాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్కె వెంకటరమణారెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఆయనతోపాటు మరో 20 మంది దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. తొలుత ఆయన బోయకొండ గంగమ్మను దర్శించుకుని అనంతరం ఈవో కార్యాలయంలో ఉప కమిషనర్ ఏకాంబరంకు దరఖాస్తు ఫారాలను అందించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్కె రమణారెడ్డి ప్రసంగిస్తూ బోయకొండ ఆలయ చైర్మన్లుగా రెండు పర్యాయాలు తాము పనిచేశామని అమ్మవారి కృపతో మూడో పర్యాయం బోయకొండ గంగమ్మకు సేవచేసే భాగ్యం కల్పిస్తుందన్నారు. బోయకొండ గంగమ్మ ఆలయాన్ని మరో ఇంద్రకీలాద్రిగా తీర్చిదిద్దేందుకు నూతన ధర్మకర్తల మండలి కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కూటమి ప్రభుత్వం తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకుల సహకారంతో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎదురు సేకర నాయుడు జల్లి మనోహర్ సోమల సురేష్ కృష్ణమూర్తి నాయుడు పలువురు మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్ ఉద్యోగులకు బోనస్ ప్రకటన




ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు మంచి వార్తను అందించింది. 2025–26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్–జూన్) కోసం బోనస్ ప్రకటించింది. ఇది ఉద్యోగుల తపనకు గట్టి బహుమతి లాగా మారింది.ఈసారి ఇన్ఫోసిస్ సగటున 80 శాతం పనితీరు బోనస్ చెల్లించనుంది. ఇది ఉద్యోగులకు పంపిన అంతర్గత మెమో ద్వారా తెలిసింది. గత త్రైమాసికంతో పోలిస్తే ఈసారి బోనస్ శాతం పెరిగింది. ముందటి సారి సగటు బోనస్ 65 శాతంగా ఉండగా, ఇప్పుడు 80 శాతానికి చేరింది. ఇది ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.జూన్ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ అంచనాలను మించి ప్రదర్శన ఇచ్చింది. దీంతో కంపెనీ ఈ ప్రోత్సాహక బోనస్‌ను ప్రకటించింది. 2025 జూన్ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ నికర లాభం 8.7% పెరిగి ?6,921 కోట్లకు చేరింది. ఆదాయం కూడా 7.5% పెరిగి ?42,279 కోట్లకు చేరింది. ఈ రెండు గణాంకాలు కంపెనీ బలమైన ఆర్థిక స్థితిని సూచిస్తున్నాయి. ఈసారి బోనస్ ప్రధానంగా బ్యాండ్ 6 లేదా ఆ కింది స్థాయిలో ఉన్న ఉద్యోగులకు వర్తిస్తుంది. అంటే జూనియర్ మరియు మిడ్–లెవల్ ఉద్యోగులకు ఇది వర్తించనుంది. ఉద్యోగుల పనితీరు రేటింగ్‌ను బట్టి బోనస్ శాతం మారుతుంది.ఉత్కృష్టంగా పని చేసిన ఉద్యోగులకు మంచి శాతం బోనస్ అందనుంది. ఉదాహరణకు:పీఎల్6 స్థాయిలో ఉన్న ఉద్యోగులు అత్యుత్తమ రేటింగ్ ఉంటే 85 శాతం బోనస్ పొందతారు. కనీసం 75 శాతం మాత్రం అందుతుంది.పీఎల్4 స్థాయి ఉద్యోగులకు 80 నుంచి 89 శాతం మధ్య బోనస్ లభిస్తుంది.ఇది ఉద్యోగుల పనితీరుపై కంపెనీ పెట్టిన నమ్మకానికి నిదర్శనం. ఇన్ఫోసిస్ ఎప్పుడూ తన ఉద్యోగులను ప్రోత్సహించే విధానాన్నే అనుసరిస్తోంది. మంచి ఫలితాల కోసం కృషి చేసిన వారికి గౌరవాన్ని ఇచ్చే విధంగా ఈ బోనస్ పాలసీ ఉండటం గమనార్హం. ఇది ఉద్యోగుల మధ్య సానుకూల వాతావరణాన్ని కలిగిస్తుంది.ఇన్ఫోసిస్ తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగుల నిబద్ధతను మరింతగా పెంచే అవకాశం కల్పిస్తుంది. ఉద్యోగుల ప్రోత్సాహానికి ఇది ఒక గొప్ప ఉదాహరణ. మంచి పనికి మంచి బహుమతి ఇవ్వడం ద్వారా కంపెనీ ఎప్పుడూ ముందుంటుందని చూపించింది.ఈ బోనస్ ప్రకటన ఇన్ఫోసిస్‌లో ఉద్యోగంగా పనిచేస్తున్న వారికి ఒక మంచి వార్త. ఇది వర్క్ కల్చర్‌ను మెరుగుపరచడమే కాకుండా, కొత్త లక్ష్యాలవైపు మళ్లే ప్రేరణనిస్తుంది. మంచి పనితీరు చేస్తే, గౌరవం తప్పక వస్తుందనే సందేశాన్ని ఈ కంపెనీ మళ్ళీ నిరూపించింది.

# సామాన్యులకు బలం సమాచార హక్కు చట్టం

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 21:**
కుప్పం పట్టణ పరిధిలోని సచివాలయాల నందు గురువారం నాడు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇందులో భాగంగా కొత్తపేట పరిధిలోని 5వ సచివాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న క్లస్టర్ ఇంచార్జి కన్నన్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి నిర్మూలనకు దోహదపడేలా ప్రజలలో చైతన్యం కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, కె.పి.ఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబుల సూచనల మేరకు కుప్పం నియోజకవర్గంలో ప్రజలను చైతన్యం చేస్తు న్నట్టు తెలిపారు. సమాచార హక్కు చట్టం సామాన్యులకు బలంగా నిలుస్తుందని, వారి చేతిలో ఆయుధంలా పనిచేస్తుం దని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం పై అవగాహన పెంచుకొని, సమాజంలో జరిగే అవినీతిపై పోరా డాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి ముఖేష్, కో ఇన్చార్జి వరదరాజులు, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, షాది మహల్ మాజీ అధ్యక్షులు అన్సర్ భాష, టిడిపి నాయ కులు కృష్ణ నాట్టార్, సురేష్, అమర్ చంద్ర, ధర్మ, మదన్, జనసేన నాయకులు మైకేల్, సామ తదితరులు పాల్గొన్నారు.



# ఆసియా కప్‌లో ఆడేందుకు భారత జట్టుకు గ్రీన్ సిగ్నల్!

## మల్టీ నేషనల్ టోర్నీలు అడ్డుకోబోమన్న క్రీడల మంత్రిత్వశాఖ వర్గాలు..!

భారత క్రికెట్ జట్టు వచ్చే నెలలో ఆసియా కప్‌లో పాల్గొననున్నది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడనున్నది. పాక్‌తో మ్యాచ్‌ను టీమిండియా ఆడుతుందా? లేదా? అన్న అనుమానాలున్నాయి. అయితే, తాజాగా బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. భారత జట్టును ఆసియా కప్‌లో పాల్గొనకుండా కేంద్ర ప్రభుత్వం ఆపదంటూ క్రీడల మంత్రిత్వశాఖ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ కథనం పేర్కొంది. ఇప్పటికే భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరుగడం లేదని, ఆసియా కప్ వంటి టోర్నమెంట్లలో జట్లు ఆడకుండా ఆపలేమని క్రీడా మంత్రిత్వశాఖ వర్గాలు పేర్కొన్నట్లుగా నివేదిక తెలిపింది. ఆసియా కప్ సెప్టెంబర్ 9న మొదలు కానున్నది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడనున్నది. పాక్‌తో మ్యాచ్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని గుర్తు చేస్తూ అమాయక పర్యాటకుల ప్రాణాలు తీశారని.. ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే దేశంతో క్రికెట్ ఏంటని పలువురు మండిపడుతున్నారు. ఆసియా కప్‌ను బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. భారత్–పాకిస్తాన్ మధ్య ఇప్పటికే ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరుగడం లేదని.. మల్టీ నేషనల్ టోర్నీల్లో ఆడకుండా ఆపలేమని క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతర్జాతీయ కార్యకలాపాలకు సంబంధించి పాకిస్తాన్‌తో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఓ విధానం అమలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు స్పష్టం చేశాయి. పాకిస్తాన్‌తో పాల్గొనే క్రీడా కార్యకమాలపై భారతదేశ విధానం.. ఆ దేశంతో



వ్యవహరించే మొత్తం విధానాన్ని ప్రతిబింబిస్తుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. 'ఒక దేశంలోని ద్వైపాక్షిక క్రీడా కార్యక్రమాల విషయానికి వస్తే.. భారత జట్లు పాకిస్తాన్‌లో జరిగే పోటీల్లో పాల్గొనవు.. పాకిస్తాన్ జట్లను భారత్‌లో ఆడేందుకు అనుమతించమని.. అయితే, మల్టీ నేషనల్ టోర్నీలు మాత్రం ప్రభావితం కావు. ఆసియా కప్ మల్టీ నేషనల్ టోర్నీ కాబట్టి భారత క్రికెట్ జట్టును మేం అడ్డుకోం. కానీ, పాకిస్తాన్ భారత గడ్డపై ద్వైపాక్షిక మ్యాచులు ఆడటానికి అనుమతించం. కానీ, ఒలింపిక్ చార్టర్‌కు కట్టుబడి ఉన్నందున మల్టీ నేషనల్ టోర్నమెంట్‌లలో ఆడకుండా వారిని ఆపం' అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆసియా కప్ ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో జరుగనున్నది. ఈ టోర్నీకి యూఏఈ వేదికగా జరుగనున్నది. భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూపులో ఉన్న విషయం తెలిసిందే. వాస్తవానికి ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. టోర్నీ బీసీసీఐ నిర్వహించనుండగా.. యూఏసీ వేదికగా నిర్వహించనున్నారు. ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్, యూఏఈ, బంగ్లాదేశ్, శ్రీలంక, ఒమన్ జట్లు కూడా ఈ టోర్నమెంట్‌లో ఆడుతున్నాయి.

అయితే, ఉగ్రవాదం, ఆపరేషన్ సిందూర్ సంఘటనల నేపథ్యంలో మ్యాచ్‌పై పలు పార్టీల నేతలతో పాటు పలువురు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసియా కప్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల భారత క్రికెటర్లు వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో పాకిస్తాన్‌తో ఆడటానికి నిరాకరించిన విషయం తెలిసిందే. హర్భజన్ సింగ్, కేదార్ జాదవ్ వంటి చాలా మంది మాజీ క్రికెటర్లు ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో ఆడవద్దని విజ్ఞప్తి చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత రెండు చిరకాల ప్రత్యర్థులు పోటీపడడం ఇదే మొదటిసారి. ఆసియా కప్‌లో భారత్–పాకిస్తాన్ జట్లు మూడుసార్లు పోటీపడే అవకాశం ఉంది. గ్రూప్ దశ తర్వాత, రెండు జట్లు సూపర్ ఫోర్ దశలో, ఫైనల్‌లో కూడా తలపడే అవకాశాలు ఉన్నాయి. ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరగనుంది. భారత జట్టు సెప్టెంబర్ 10న యుఏఈతో జరిగే ఆసియా కప్‌లో తన తొలి మ్యాచ్‌ను ఆడుతుంది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడుతుంది, గ్రూప్ దశలో తన చివరి మ్యాచ్ సెప్టెంబర్ 19న ఒమన్‌తో జరుగుతుంది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 21:**
రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చౌడేపల్లి మండలంలో చోటుచేసు కుంది. చౌడేపల్లి బోయకొండ ప్రధాన రహదారిలో చౌడేపల్లి వైపు వస్తున్న టు వీలర్‌ను బోయకొండ వైపు వెళ్తున్న కారు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఢీకొన్నది. ఈ ప్రమాదంలో మర్రిమాకులపల్లికి చెందిన చక్రపాణి 28 తీవ్ర గాయాల పాలయ్యాడు అదే వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ అతని ఆరోగ్య పరిస్థి తి విషమించడంతో పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి సిఫార్సు చేశారు. అయితే ఆలోపే మార్గమధ్యంలో చక్ర పాణి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరి మాకులపల్లి గ్రామంలో విషాదఛా యలు చోటుచేసుకున్నాయి, పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

## చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్‌గా బాల సుబ్రమణ్యం ప్రమాణ స్వీకారం



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 21:**
అన్నమయ్యజిల్లా పీలేరు చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్‌గా బాలసుబ్రమణ్యం ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ చైర్మన్‌గా బాలసుబ్రమణ్యం, సభ్యులుగా సరస్వతి, వరలక్ష్మి, శైలజ, ఎస్ నాగరాజు, ఎన్ వీరయ్య,ఎస్ హరి కృష్ణ, నరసింహన్, సుధారాణి, సంబంధిత అధికారులచే నూతన పాలకవర్గం ఆలయ ప్రాంగణంలో స్వామివారి చెంత సభ్యులచే గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వాయల్పాడు పోలేపల్లి వంశస్థులు 3వందల సంవత్సరాల క్రితం నిర్మించిన అతి పురాతన చరిత్ర కలిగిన శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి నూతన పాలకమండలి కలిసికట్టుగా తమ వంతు సహాయ సహకారాలు అందించి కృషిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి నారే సతీష్ రెడ్డి, పసుపులేటి లక్ష్మీకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణను పరిశీలించిన అధికారులు

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 21:**
కుప్పం పట్టణం కొత్తపేట పరిధిలో రోడ్డు విస్తరణకు ఆర్ అండ్ బి అధికారులు గురువారం నాడు సర్వే నిర్వహించారు. పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు, 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్ ల పర్యవేక్షణలో సర్వే పనులు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో కుప్పం పట్టణ పరిధిలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. కుప్పం పట్టణాన్ని రాష్ట్రంలోని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, కె.పి.ఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పట్టణ అవసరాలను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటిని నెరవేర్చడంలో సఫలమైనట్టు తెలిపారు. కొన్ని దశాబ్దాల కాలంగా కొత్తపేట ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది గమనించిన ఎమ్మెల్సీ, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు, కెటిఎమ్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తో పాటు పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్ కొత్తపేట అభివృద్ధికి సహకరించడం పై హర్షం వ్యక్తం చేశారు. కొత్తపేట అభివృద్ధితోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతుందని గుర్తించిన ముఖ్యమంత్రి త్వరిత గతిన అభివృద్ధి పనులను పూర్తిచేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి ముఖేష్, కో ఇన్చార్జి వరదరాజులు, టి ఎన్ ఎస్ ఎఫ్ మునెప్ప, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, నాయకులు అన్సర్ భాష, అమర్ చంద్ర, సల్మాన్, రియాజ్, రఫీ, సుకుమార్, లోకేష్, భరత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143